APTEL/25/A2843


# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి : 01  సంచిక : 24  ప్రకాశం, శనివారం 18- 10 - 2025  పేజిలు : 4  వెల. 2 /-




## సిపిఆర్ చేస్తే రోగికి ప్రాణ రక్ష




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు** నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,కార్డియో పలే మొనలి ఊపిరితిత్తులు గుండెకు రక్త సరఫరాన్ని కృత్రిమంగా అందజేసే ప్రక్రియను ప్రాంతీయ వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ శకుంతల వివరించారు. స్థానిక ప్రాంతీయ వైద్యశాలలో సిపిఆర్ కార్యక్రమము శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మనిషి ఆకస్మాత్తుగా సృహ, గుండెపోటు తో పడిపోయినప్పుడు సిపిఆర్ ను ప్రథమ చికిత్సగా చేస్తే రోగికి ప్రాణ ప్రాయము నుంచి కాపాడు వచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ లక్ష్మి కుమారి, హెూమియో వైద్యశాల డాక్టర్ పి .రత్న కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం..



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** స్థానిక ఆయుర్వేద వైద్యశాలలో రోగులకు సేవలను అందిస్తామని డాక్టర్ లక్ష్మికుమారి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్యాస్, మల్ల బద్ధకం, మొలలు, షుగరు, బిపి, కీళ్లనొప్పులు, మహిళలకు యోని సంబంధిత వ్యాధులు, మానసిక తదితర వ్యాధులకు మందులు సిద్ధంగా అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. కందుకూరు పరిసర ప్రాంతాల నుంచి రోగులు తమ వ్యాధులకు సంబంధించిన మందులను ఉచితంగా అందజేస్తామని ఆమె స్పష్టం చేశారు.

## కృష్ణ యాదవ్ కు పరామర్శ



**గుడ్లూరు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**మండల వైస్సార్సీపీ అధ్యక్షులు కాపులూరి కృష్ణ యాదవ్ ఇటీవల ఆరోగ్యం బాగోలేక హైదరాబాద్ లో ఆఫ్టార్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ హైదరాబాద్ లో హాస్పిటల్ కి వెళ్లి కృష్ణ ఆరోగ్యం పరిస్థితి కుమారుడు అశోక్ ని అడిగి తెలుసుకున్నారు. అయన వెంట గుడ్లూరు మండల మాజీ జడ్పీటీసీ దోర్నిల వెంకటరామిరెడ్డి, కందుల కిరణ్, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ అప్డేట్ చేయాలి..
## డిప్యూటీ డిఈఓ నరసింహారావు




**క్రైమ్ కౌంటర్ గుడ్లూరు,** ఉప విద్యాశాఖ అధికారి పి. పి. నరసింహారావు గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను శుక్రవారం సందర్శించారు. అపార్పెండింగ్స్ను,ముఖ్యంగాపదవ తరగతి విద్యార్థుల అపార్ను త్వరగా పూర్తి చేయాలని, ఆధార్ అప్డేషనులను చేయించి అపార్ చేయాలని, అన్ని తరగతుల సిలబస్ లను వెంటనే పూర్తి చేయాలని ఎఫ్.ఎ 2 మూల్యాంకనమును సకాలంలో పూర్తి చేయాలని తెలియజేశారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.


## 24న మాలకొండ హుండీ లెక్కింపు కార్యక్రమం



**వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలం లోని మాలకొండ లో వేం చేసిఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం లో .24 వ తేదీన శుక్రవారం ఉదయం గం 08.00 లకు కొండపైన గల కల్యాణ మండపం లో దేవస్థానం హుండీలను తెరచి భక్తులచే సమర్పించ బడిన కానుకలు, మొక్కుబడులను లెక్కించున్నారు.ఈ లెక్కింపు కార్యక్రమము దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి ఉప కమిషనర్ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు.

## మద్యం ప్రియులకు శుభవార్త....





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ...ప్రకాశం జిల్లా....**పొదిలి సర్కిల్ పరిధిలోని మద్యం దుకాణాలలో మద్యం సరైనదా లేక కల్తీనా అని నిర్ధారించుకోవడానికి మద్యం దుకాణదారుడు మరియు మద్యం కొనుగోలుదారుడు లకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో యాప్ ఏర్పాటు చేయడం జరిగింది....సెల్ ఫోన్ లోని ప్లే స్టోర్ ద్వారాఏపీ ఎక్సైజ్ సురక్ష అనే యాప్ క్యూఆర్ కోడ్ ద్వారా మద్యం సరైనదా కాదా అని ఇరువురు తెలుసుకోవచ్చునని తెలిపిన పొదిలి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అరుణ కుమారి....ఈ యాప్ అవకాశాన్ని మద్యం ప్రియులు ఉపయోగించుకోవాలని తెలిపిన పొదిలి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అరుణకుమారి...

## అనుమతి లేకుండా బాణాసంచా నిల్వ,తయారీ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు

**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా.....** రానున్న దీపావళి పండుగ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా బాణసంచా తయారీ, నిల్వ గోడౌన్లు, విక్రయ కేంద్రాలపై జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

పండుగ సందర్భంగా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, బాణసంచా వ్యాపారులు, తయారీదారులు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను, అగ్నిమాపక (ఫైర్ సేఫ్టీ) ప్రమాణాలను పాటించాలన్నారు. ఏ మాత్రం నిబంధనలు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఫైర్ క్రాకర్స్ షాపులు, గోడౌన్లలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఉపయోగించడానికి తగినన్ని ఫైర్ ఎక్స్టింగ్విషర్లు (అగ్నిమాపక పరికరాలు), నీరు, ఇసుక వంటి సామాగ్రిని సిద్ధంగా ఉంచుకున్నారా లేదా అని పరిశీలించారు. పరికరాలు పని చేస్తున్నాయా లేదా అని కూడా తనిఖీ చేశారు.

వ్యాపారులు అనుమతించిన పరిమాణంలోనే నిల్వ ఉంచుతున్నారా లేదా అధిక మొత్తంలో క్రాకర్స్ నిల్వ చేస్తున్నారా అనే దానిపై దృష్టి సారించారు. అనుమతి లేకుండా ఎవరైనా బాణాసంచా నిల్వ ఉంచినా, విక్రయించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.


బాణసంచా తయారీ లేదా విక్రయ కేంద్రాల్లో 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో ఉంచరాదనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని యజమానులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని షాపులు, గోడౌన్లు, తయారీ కేంద్రాలు మరియు విక్రయ కేంద్రాలలో ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగిందని, ఈ తనిఖీలు పండుగ పూర్తయ్యే వరకు కొనసాగుతాయని జిల్లా పోలీసులు తెలియజేశారు.



## సుప్రీంకోర్టు సిజె బిఆర్ గవాయ్ దాడికి నిరసనగా ర్యాలీ

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద నిండు సుప్రీం కోర్ట్ లోనే జరిగిన దాడి ని నిరసిస్తూఎంఆర్ పి ఎస్ అధినేత పద్మశ్రీ %శ్రీ%మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు పట్టణంలో అంబేత్కర్ బొమ్మ నుంచి తహసిల్దార్ కార్యాలయంవరకు నిరసన ర్యాలీ చేసి తహసిల్దార్ వి. లావణ్యకు వినతి పత్రమును శుక్రవారం అందజేశారు.ఈ నిరసన ర్యాలీలోగౌడపేరు కాంతారావు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు.చదలవాడకిట్టు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ కోకన్వీనర్. రావినూతల ముత్తు మాదిగ, కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్.చదలవడా వినయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కందుకూరు మండలం ఇంచార్జ్. ఎమ్మార్పీఎస్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




విషయము: ఆంధ్రప్రదేశ్ లో కొన్ని జిల్లాలలో అవగాహన, అనుభవం లేని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ల వలన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుట గురించి...

ఘనమైన అయ్యా...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు మెప్మా ద్వారా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తుంది. కానీ, నెల్లూరు, గుంటూరు, ఎన్.టి.ఆర్ జిల్లాలతో పాటు పలు జిల్లాలలో దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపుల గురించి కనీస అవగాహన కూడా లేకపోవడం శోచనీయం. దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపులను ఏర్పాటు చేసి దివ్యాంగులకు మెప్మా ద్వారా బ్యాంకు సబ్సిడీ రుణాలను అందించి వారికి దివ్యాంగుల సమైక్యలు ఏర్పాటు చేసి మహిళా స్వయం సహాయక సంఘాలు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నాయో వాటికి సమానంగా దివ్యాంగులు కూడా అభివృద్ధి పథకాలను అందుకోవాలి అని జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 చెబుతుంది. కానీ, నెల్లూరు ప్రాజెక్టు డైరెక్టర్ లీలారాణి, గుంటూరు ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, ఎస్.టి.ఆర్ జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ లకు దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపులు అంటేనే తెలియకపోవటం విచిత్రంగా ఉంది. మాకు మెప్మా మిషన్ డైరెక్టర్ గారు దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాల గ్రూపులను ఏర్పాటు చేయమని ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని చెబుతున్నారు. అలాగే చాలా జిల్లాలలో దివ్యాంగులు బ్యాంకు సబ్సిడీ రుణాలు పొందటానికి ప్రయత్నించే క్రమంలో దివ్యాంగుల పట్ల చాలా చులకనగా బ్యాంకు అధికారులు ప్రవర్తిస్తున్న తీరు దివ్యాంగుల హక్కులను మరియు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాయి. దివ్యంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం, విచారించి సంబంధిత అధికారుల మీద చర్యలు



**క్రైమ్ కౌంటర్ న్యూస్..** విజయవాడ తాడేపల్లి లో ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ ఐ.ఏ.ఎస్. ని కలిసి ఆంధ్రప్రదేశ్ లో కొన్ని జిల్లాలలో అవగాహన, అనుభవం లేని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ల వలన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపిన ఇండియన్ డిజేబుల్డ్ ఎం పవర్ మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు జి. సతీష్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు మెప్మా ద్వారా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తుంది కానీ నెల్లూరు, గుంటూరు, ఎన్.టి.ఆర్ జిల్లాలతో పాటు పలు జిల్లాలలో దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపుల గురించి కనీస అవగాహన కూడా లేకపోవడం శోచనీయం. కానీ నెల్లూరు ప్రాజెక్టు డైరెక్టర్ లీలారాణి, గుంటూరు ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, ఎన్.టి.ఆర్ జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ లకు దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపులు అంటేనే తెలియకపోవటం విచిత్రంగా ఉంది. మాకు మెప్మా మిషన్ డైరెక్టర్ , దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాల గ్రూపులను ఏర్పాటు చేయమని ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని చెబుతున్నారు. అలాగే చాలా జిల్లాలలో దివ్యాంగులు బ్యాంకు రుణాలు పొందటానికి ప్రయత్నించే క్రమంలో దివ్యాంగుల పట్ల చాలా చులకనగా బ్యాంకు అధికారులు ప్రవర్తిస్తున్నారు. నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా, బాలాజీ ఉమామహేశ్వర లాల్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు...

## ఒంగోలు రూరల్ సర్కిల్ ఎన్ శ్రీకాంత్ బాబు, సిఐ


**ప్రైమ్ కౌంటర్ న్యూస్ ... ప్రకాశం జిల్లా....**ఒంగోలు రూరల్ సర్కిల్ ఎన్ శ్రీకాంత్ బాబు, సిఐ "ఒంగోలు పోలీస్ రూరల్ సర్కిల్ పరిధిలో అనుమతి లేకుండా దీపావళి మతాబులు అమ్మితే చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోబడును."ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలోని అనగా సంతనూతలపాడు, మద్దిపాడు మరియు నాగులప్పలపాడు మండలాల్లోని గ్రామ ప్రజలకు మరియు దీపావళి ముందు గుండు సామాగ్రి అమ్మే వ్యాపారస్తులకు తెలియజేయునది ఏమనగా, రాబోయే దీపావళి సందర్భంగా ఎవరైనా దీపావళి మతాబులు అమ్మే వ్యాపారం తాత్కాలికంగా చేయాలని అనుకుంటే తప్పనిసరిగా "దీపావళి మతాబులు అమ్మే తాత్కాలిక లైసెన్స్ ని" తప్పనిసరిగా పొందవలెను. ఈ లైసెన్సు ఒంగోలు ఆర్డీవో , ఇస్తారు. సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ మరియు ఒంగోలు ఫైర్ స్టేషన్ అధికారి నుంచి ఎన్ఓసి (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) పొంది ఆర్డిఓ, ఒంగోలు ,కి దరఖాస్తు పెట్టుకుంటే, వెంటనే తాత్కాలిక దీపావళి మతాబులు అమ్మే పర్మిషన్ ఇస్తారు. ఈ పర్మిషన్ లేకుండా ఎవరైనా గానీ తాత్కాలికంగా అయినప్పటికీ దీపావళి మతాబులు అమ్మిన యెడల ఆ దీపావళి మతాబులను స్వాధీనం చేసుకుని వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెట్టబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
ఎవరైనా తాత్కాలిక పర్మిషన్ లేకుండా ఈ దీపావళి మతాబులు అమ్మినా యెడల వారి సమాచారాన్ని ఈ క్రింద తెలియజేసిన నెంబర్లకు తెలియజేయవలసిందిగా ప్రజలను కోరడమైనది.
సిఐ, ఒంగోలు రూరల్: 91211 02130
ఎస్సై, ఎస్ఎన్ పాడు: 9121102132
ఎస్సై, మద్దిపాడు: 9121102133
ఎస్సై, ఎన్జీ పాడు:
91211 02134..



# చదువే అమ్మాయికి ఆత్మవిశ్వాసం-విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

## కె.అంజమ్మ వర్ధంతికి స్మృతిలో విద్యా ప్రోత్సాహక కార్యక్రమం

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి **కందుకూరు,**సిపిఐ నాయకులు కే వీరారెడ్డి సతీమణి కీర్తిశేషులు అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు ప్రోత్సాహక కార్యక్రమంను సిపిఐ నాయకులు కె.వీరారెడ్డి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబులు పాల్గొని గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన షాజియాకు 5వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి 3000 రూపాయలతో పాటు పదవ తరగతి చదువుతున్న 170 మంది బాలికలకు ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. అనంతరం బాలిక ఉన్నత పాఠశాల సిబ్బంది శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బాలికలకు చదివే భవిష్యత్తు అని, దాంతో ఆత్మగౌరవం లభిస్తుందని ప్రతి ఒక్క చిన్నారి చదువుపై దృష్టి పెట్టి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చదువులో ఏవైనా తెలియని సమస్య మొదలైనప్పుడు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కరించుకొని చదువుకోవాలన్నారు. చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే మీ తల్లిదండ్రులకు, చదువు నేర్పించిన గురువులకు మంచి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు కె. వీరారెడ్డి మాట్లాడుతూ తన సతీమణి కె అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా బాలికలలో చదువుపై శ్రద్ధ పెరిగేందుకు వారిలో ఉత్తేజం పెంచేందుకు ఆమె శృతిలో విద్యా ప్రోత్సాహం కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి వర్ధంతికి కొనసాగిస్తానని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం 10 వ తరగతిలో ఉత్తీర్ణతలు పొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి భార్య అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె స్మృతిలో విద్యా ప్రోత్సాహ కార్యక్రమం చేపట్టటం మంచి పరిణామమని



ఆయన అన్నారు. బాలికలకు మనోధైర్యం చదివేనని చదువుకున్న ప్రతి ఒక్క బాలిక సమాజంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటుందని ఆయన అన్నారు. బాలురుల కంటే బాలికలే చదువులో ముందంజలో ఉన్నారని అలాంటి బాలికలలో ఉత్తేజాన్ని పెంచేందుకు విద్యా ప్రోత్సహ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఎటువంటి సందర్భంలోనైనా చదువును వెనక్కి వేయొద్దని ఎన్ని సమస్యలు వచ్చినా చదువుతో ముందుకు సాగాలని ఆయన ఆకర్షించారు. కే వీరారెడ్డి కుమార్తె ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ బాలికలు శ్రద్ధతో చదువుకుంటే ఉన్నత స్థానానికి వస్తారని అందుకు ఉదాహరణ నా తండ్రి నాకు చెప్పించిన చదువుదారే నేను నేడు ఈ స్థానంలో ఉన్నానని ఆమె తెలిపారు. బాలిక స్థాయి నుండి యుక్త వయసు వచ్చే నాటికి మానసిక ఒత్తిళ్లు అనేకం వస్తాయని వాటిని యుక్త వయసు దాటిన తర్వాత సమాజ పరిస్థితులు మరిన్ని పరీక్షలు పెడుతుందని వాటిని ఎదుర్కోవటానికి మనోధైర్యంతో చదువుకొని ముందుకు సాగటమే పరిష్కారమని ఆమె అన్నారు. మా తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం చేపట్టడం జరుగుతుందని అది మేము బాలికలలో చదువుపై శ్రద్ధ పెరిగేందుకు మేము చేస్తున్న చిన్న ప్రయత్నమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో నేనున్నాను అంటున్న.. గోళ్ళ వీరబాబు గోళ్ళ వీరబాబును అభినందించిన గ్రామస్తులు



**పామూరు, అక్టోబర్ 17, క్రైం కౌంటర్** పామూరు మండలం కంబాలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెళ్ళు మార్గంలో వర్షపు నీరు చేరి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు వెళ్ళుటకు ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలిసిన వెంటనే కంబాలదిన్నె గ్రామ పార్టీ అధ్యక్షులు మన్నం రమణయ్య పామూరు మండల క్లస్టర్ కో కన్వీనర్ గోళ్ళ వీరబాబు కు తెలుపుగా గోళ్ళవీరబాబు వెంటనే స్పందించి నీరు చేరిన మార్గమున మట్టి వేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు వెళ్ళుటకు మార్గం చూపించారు. మట్టి వేయించిన గోళ్ళ వీరబాబు కి కంబాలదిన్నె పంచాయితీ విద్యార్థులు ,తల్లిదండ్రులు అభినందన తెలిపారు.



## సమస్యను పరిష్కరించిన.. నల్లబోతుల వెంకటేశ్వర్లు (గ్రామ కమిటీ అధ్యక్షుడు)



**పామూరు, అక్టోబర్ 17, క్రైం కౌంటర్** ఇన్నిమెర్ల గ్రామ ప్రజలకు ఏ సమస్య ఉన్న నేను ఉన్నాను అంటున్న గ్రామ కమిటీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు.ఇనిమేర్ల గ్రామం లో కరెంట్ వైరు తెగి ప్రజలు ఇబ్బందిపడటం చూసి వెంటనే శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి తెలిపి వారి సూచన ప్రకారం గ్రామ కమిటీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి మరమ్మత్తులు చేయించారు. గ్రామ ప్రజలు వారిని అభినందించారు.

## వైసీపీ నుంచి పలువురు టిడిపిలో చేరిక








**వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలంలోని అంక భూపాలపురం గ్రామపంచాయతీలో వైఎస్ఆర్సిపి పార్టీకి భారీ షాక్ సీనియర్ అడ్వకేట్ పెగడ శ్రీనివాసులు పెగడ మాలకొండయ్య. గోకుల్. యువ నాయకులు పగడా మోహన్ కుమార్ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ బొమ్మరెడ్డి రాఘవరెడ్డి కుమారుడు తిరుపతి రెడ్డి మాజీ సర్పంచ్ పెగడ కొండమ్మ కుమారుడు వెంకటేశ్వర్లు వైసీపీ నాయకులు చింతలచెరువు నారాయణరెడ్డి తాతిరెడ్డి కొండారెడ్డి వెంకట నరసింహారెడ్డి శ్యామల పెదలక్ష్మారెడ్డి శ్యామల చిన్న లక్ష్మారెడ్డి బొమ్మ రెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి చింతలచెరువు వినోద్ కుమార్ రెడ్డి బొమ్మ రెడ్డి వెంకట్ రెడ్డి అలవాల నరసింహారెడ్డి సుమారు 15 కుటుంబాల వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు కండువాలను కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకిఆహ్వానించారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ఆయన పనితీరు మెచ్చి తెలుగుదేశం పార్టీలో చేరామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నవంబర్ 3న జరిగే సమ్మెను జయప్రదం చేయండి



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి నవంబర్ 3వ తేదీ రాష్ట్రవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల యూనియన్ రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. అందులో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ కు ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ఏఐటీయూసీ జిల్లా మాజీ అధ్యక్షులు బూసి సురేష్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలని తదితర సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల యూనియన్ రాష్ట్రవ్యాప్త సమ్మెను పిలుపునివ్వడం జరిగిందని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్త సమ్మెతో పాటు స్థానిక మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను సైతం ఈ సమ్మెలో పరిష్కరించాలని డిమాండ్ పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మ మాట్లాడుతూ నవంబర్ మూడో తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో విధులకు హాజరుకాకుండా సమ్మెలో పాల్గొంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్ మాట్లాడుతూ కందుకూరు పా మున్సిపల్ లో పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులు మరణించి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికే వారి ప్లేసులో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించలేదని ఇక స్థానికంగా అనేక సమస్యలు ఉన్నాయని ఈ డిమాండ్ తో సమ్మెకు పోవడం జరుగుతుందని అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పులి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామి మందిరం వద్ద 16 రోజుల పండగ



**లింగసముద్రంక్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో సిద్ధి పొందిన శ్రీ దత్తాత్రేయస్వామి వారి మందిరం వద్ద దసరా నవరాత్రులు సందర్భంగా భవాని కంకణదీక్ష తీసుకున్న స్వాముల చేత విజయదశమి రోజున పందరి భజన చేసి అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి 16 రోజుల పండుగ కార్యక్రమాలు నిర్వహించి అగ్నిగుండంపై ఏర్పాటు చేసినటువంటి గుడ్డను తీసి భక్తులకి అందజేశారు. వచ్చిన భక్తులకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దీక్ష తీసుకున్న భక్తులు పాల్గొన్నారు.

## కోత ముక్క పేకాట ఆడుతున్న 14 మంది వ్యక్తులకు రెండు రోజులు జైలు శిక్ష మరియు మనిషికి 300 రూపాయలు జరిమానా విధించడమైనది

**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....** తేదీ.06.09.2025 నా పెద్దారవీడు మండలం రేగుమానుపల్లి గ్రామ పొలాలలో డబ్బులు పందెం గా కట్టి కోత ముక్క పేకాట ఆడుతున్న శిబిరంపై పెదారివీడు ఎస్సై వి సాంబశివయ్య, వారి సిబ్బంది అదేవిధంగా దోర్నాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి మహేష్ మరియు అతని సిబ్బంది కలిసి రైడ్ చేసి 14 మంది పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి పేకాటకు పందెం గా వాడుతున్న డబ్బులు 1,09,910/– (ఒక లక్షా తొమ్మిది వేల తొమ్మిది వందల పది రూపాయలు) మరియు పేక ముక్కలను స్వాధీనం చేసుకుని వారిపై పెదారివీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి సాంబశివయ్య , సెక్షన్ 9(1) ఆఫ్ ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి చార్జ్ షీట్ ఫైల్ చేయగా ది.17.10.2025 మార్కాపురం %ాజీఖీజ% కోర్టు మేజిస్ట్రేట్ అయిన %వీ%. బాలాజీ విచారించి 14 మంది ముద్దాయిలు నేరము చేసినట్లుగా అంగీకరించడంతో ఒక్కొక్కరికి 300 రూపాయలు జరిమానా మరియు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించడమైనది. సదరు మా స్టేట్ , ఉత్తర్వులు మేరకు ముద్దాయిలను మార్కాపురం సబ్ జైలుకు తరలించడం అయినది.

ముద్దాయిల వివరాలు

1. సుంకర సుబ్బయ్య తండ్రి చిన్న నాగయ్య, వయసు 40 సంవత్సరాలు, కులం బలిజ, అమ్మన గుడిపాడు గ్రామం, ఎర్రగొండపాలెం మండలం.
2. మంద బాల యోగయ్య తండ్రి ఆశీర్వాదం, వయసు 44 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ, చెన్నారాయుని పల్లి గ్రామం, ఎర్రగొండపాలెం మండలం.
3. మంద మార్క్ తండ్రి చిన్న నాగయ్య, వయసు 30 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ, అమ్మన గుడిపాడు గ్రామం, ఎర్రగొండపాలెం మండలం.
4. కొమ్ము నాగేష్ తండ్రి చంద్రయ్య, వయసు 35 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ, అమ్మన గుడిపాడు గ్రామం, ఎర్రగొండపాలెం మండలం.
5. చదలవాడ గోవిందు తండ్రి వెంకటేశ్వర్లు, వయసు 40 సంవత్సరాలు, కులం బలిజ, అమ్మన గుడిపాడు గ్రామం, ఎర్రగొండపాలెం మండలం.
6. దూదేకుల చిన్న పీరా తండ్రి పెద్ద నాసరయ్య, వయసు 35 సంవత్సరాలు,



కులం దూదేకుల, చింతల అగ్రహారం గ్రామం,దోర్నాల మండలం.

7. పిక్కిలి కాశీ రావు తండ్రి కాశయ్య,వయసు 35 సంవత్సరాలు, కులం బోయ, చింతల అగ్రహారం గ్రామం,దోర్నాల మండలం.
8. మురికిపూడి నాగేశ్వరరావు తండ్రి గాలయ్య, వయసు 32 సంవత్సరాలు,కులం మాదిగ, బిరుదుల నరవ గ్రామం, మార్కాపురం మండలం.
9. భవానిగారి కమలాకర్ తండ్రి శేషన్న,వయసు 40 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ, గంటావానిపల్లి గ్రామం,ద్వార్నాల మండలం.
10. సింగిపోగు మరియబాబు తండ్రి వెంకటేశ్వర్లు, వయసు 25 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ, బిరుదులు నరవ గ్రామం,మార్కాపురం మండలం.
11. వెన్న వెంకటరామిరెడ్డి తండ్రి చిన్న వెంకటసుబ్బయ్య, వయసు 30 సంవత్సరాలు, కులము రెడ్డి, గొబ్బూరు గ్రామం, పెదారివీడు మండలం.
12. పిక్కిలి రామయ్య తండ్రి చిన్న గాలయ్య,వయసు 45 సంవత్సరాలు, కులం బోయ, పెద్దారవీడు గ్రామం మరియు మండలం.
13. మొండెం రమేష్ తండ్రి పెదకోటయ్య, వయసు 26 సంవత్సరాలు, కులం ఎస్సీ మాల, వాదంపల్లి గ్రామం,ఎర్రగొండపాలెం మండలం.
14. తిరుమలరెడ్డి ఎలమందరెడ్డి తండ్రి తిరుమలరెడ్డి, వయసు 40 సంవత్సరాలు, కులం రెడ్డి, చాట్ల మిట్ట గ్రామం, పెద్దారవీడు మండలం.

## బాధ్యత కుటుంబానికి న్యాయం చేస్తాం.. ఎమ్మెల్యే నాగేశ్వరరావు



**గుడ్లూరు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి ప్రతినిధి,** హత్యకు గురైన బాధితుడు భార్యకు ఉద్యోగం ఇప్పించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు భరోసా ఇచ్చారు. ఇటీవల గుడ్లూరు మండలంలో జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన తిరుమల శెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని దారకానిపాడు లో శుక్రవారం ఆయన పరామర్శించారు. లక్ష్మీ నాయుడు భార్యకు ఉద్యోగం తో పాటు వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు. నిందితుడికి కఠిన శిక్ష అమలయ్యేలా చేయాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో ఎవరైనా ఇటువంటి పనులను చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటానని మీడియాకు తెలిపారు.

## వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా తర్లుపాడు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు , పాల్గొన్నారు. కోటి సంతకాల ప్రజా ఉద్యమం ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు...

# రోగులకు వైద్య సేవలు అందేనా..

**రోగులకు మౌలిక వసతులను ఏర్పాటు చేయరా..**
**వైద్యులు సమీపంలో పాటించేనా..**





**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** డివిజన్ కేంద్రమైన కందుకూరు, కొండేపి, కనిగిరి నియోజకవర్గం ల పరిధిలోని రోగులు వైద్య సేవలు కొరకు స్థానిక ప్రాంతీయ వైద్యశాలలో పలు సమస్యలతో రోగులు తీవ్రఇక్కట్లకుగురీవుతున్నారు. వర్షాకాలం , సోమవారం సమయాలలో రోగులు దాదాపు 500 మంది వైద్య సేవలు కొరకు రాకపోకలు చేస్తుంటారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో వంద పడకల ప్రాంతీయ వైద్యశాలకు నిధులనుకేటాయించారు..


.బల్లలు లేవీ.... ఓపీ, ఆబాలు కొరకు రోగులు గంటలకు కొలది నిలువు కాళ్ళ మీదనే నిలబడాల్సి వస్తుంది. అధికారులు, సిబ్బంది సమన్వయ కొరత స్పష్టంగా కనిపిస్తుంది. అధికారులు తుతుమాత్రముగా పర్యవేక్షణ చేస్తున్నారనీ పలువురు నుంచి సర్వత్రానిరసనలు వ్యక్తం అవుతున్నాయి అధికారులు పర్యవేక్షణ లోపించడంతో సిబ్బంది ఇష్టారాజ్యముగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సమయ పాలన పాటించరా.. కొందరు వైద్యులు, సిబ్బంది సమయ పాటించడం లేదని పలువురు నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. తమకు ఇష్టమైనప్పుడు రాకపోకలను చేస్తుంటారు. ఈ నేపథ్యంలో రోగులకు సేవలు అందడం లేదని వాపోతున్నారు. ఒకరోజు వస్తే తమకు వైద్య పరీక్షల నివేదికలు అంద నందున్న రెండో రోజు వాటి కొరకు రావాల్సి వస్తుందని వారు గగ్గోలు పెడుతున్నారు. కాల సమయము వృద్ధాతోపాటుఆర్థిక ప్రయాసలకు గురికావలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోగులకు మంచినీరు అందేనా!

రోగులు మంచినీరు కోసం బాధలు అన్నీ ఇన్ని కావు. బయట దుకాణల నుంచి మంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో ఓపి గది వద్ద ఉన్న మంచినీటి పిజ్ ను కాజువాలిటీ గది వద్ద దగ్గర ఏర్పాటు చేశారు. దీంతో రోగులు మంచినీటికి నానా పడుతున్నారు. అధికారులుఏమంటున్నారంటే.. దాతలు సహకారముతో బల్లలనును ఏర్పాటు చేస్తామని చెప్పారు. మంచినీటి వసతిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇక్కడ రోగులకు మంచినీటి పిజ్ ను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# సినిమా



## ఇంత మంచోడివి ఏంటయ్యా.. నడవలేని స్థితిలో చైల్డ్ ఆర్టిస్టు..

దక్షిణాది సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు రాఘవ లారెన్స్. కొరియోగ్రాఫర్, దర్శకుడిగా, హీరోగా ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఒకప్పుడు చిరంజీవి నటించిన ముఠామేస్త్రి సినిమాలోని టైటిల్ సాంగ్ లో గ్రూప్ డ్యాన్సర్లలో ఒకడిగా కనిపించిన లారెన్స్.. ఇప్పుడు ఇండస్ట్రీలో తదైన ముద్ర వేశారు. ముఖ్యంగా లారెన్స్ దర్శకత్వం వహించిన కాంచన్ సిరీస్ చిత్రాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. వరుస సినిమాలతో బిజీగా ఉన్న లారెన్స్.. అటు సామాజిక సేవ కార్యక్రమాలు చేయడంలో ముందుంటారు. సినిమాల ద్వారా వచ్చిన ఆదాయం నుంచి భారీ మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తుంటారు. ఇప్పటికే కష్టాల్లో ఉన్న ఎంతో మందికి అండగా నిలిచారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనాథలు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సాయం చేస్తుంటారు. అలాగే ఎంతో మంది విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇస్తూ చదువు కొనసాగించేందుకు తోడ్పడుతున్నారు. తాజాగా నడవలేని స్థితిలో ఉన్న ఒకప్పటి చైల్డ్ ఆర్టిస్టుకు అండగా నిలబడ్డాడు.చిన్న వయసులోనే సినీరంగంలోకి అడుగుపెట్టాడు. ఎన్నో సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించాడు. మాస్ మహారాజా రవితేజ నటించిన విక్రమార్కుడు సినిమాతో ఒక్కసారిగా ఫేమస్ అయ్యాడు. అతడి పేరు రవి రాథోడ్. తెలుగులో అనేక చిత్రాల్లో బాలనటుడిగా కనిపించారు. విక్రమార్కుడు సినిమాలో రవితేజ, రవి రాథోడ్ మధ్య వచ్చే సీన్స్ నవ్వులు పూయిస్తాయి. చిన్నప్పుడు రవి రాథోడ్ తల్లిదండ్రులు మరణించడంతో లారెన్స్ దత్తత తీసుకుని.. మంచి స్కూల్లో చదివించాడు. కానీ చదువు అబ్బలేదు. దీంతో లారెన్స్ కు తెలియకుండా స్కూల్ మానేశాడు. ఆ తర్వాత చిన్న చిన్న పనులు చేసుకుంటూ మద్యానికి బానిసయ్యాడు. ఒక్క రోజు మద్యం తాగకపోతే బతకలేను అనే స్టేజీకి చేరిపోయాడు. దీంతో అతడికి అనారోగ్య సమస్యలు వచ్చాయి. కిడ్నీలో రాళ్లు చేరి సరిగ్గా నడవలేని స్థితికి చేరుకున్నాడు. ఇటీవల రవి రాథోడ్ పరిస్థితి తెలుసుకున్న లారెన్స్.. ఒక్కసారి కలవమని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఎట్టకేలకు చెన్నై వెళ్లి లారెన్స్ ను కలిశాడు రవి రాథోడ్.రవి మద్యం అలవాట్లు తెలిసి అతడిపై కోప్పడ్డాడు. లారెన్స్ కోసం ఎప్పటికీ మందు ముట్టనని మాటిచ్చాడు. ఆయన ఇచ్చిన డబ్బుతో తనకంటూ ఒక ఫోన్ కొనుక్కోని ఇప్పుడు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నాడు. ఇటీవల లారెన్స్ తో దిగిన ఫోటోనూ రవి రాథోడ్ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో రాఘవ లారెన్స్ మంచి మనసుపై జనాలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం రవి రాథోడ్ ఆరోగ్య పరిస్థితి, ఆసుపత్రి చికిత్స విషయాలను లారెన్స్ దగ్గరుండి చూసుకుంటున్నట్లు తెలుస్తోంది.





## అల్లం చేసే ఈ 6 అద్భుతాల గురించి తెలుసా..? తప్పక తెలుసుకోండి..

మనం వంటకాల్లో రుచి కోసం ఉపయోగించే అల్లం.. కేవలం సుగంధ ద్రవ్యం మాత్రమే కాదు.. అద్భుతమైన ఔషధ గుణాలున్న సహజ నివారిణి. ఇందులో ఉండే ముఖ్యమైన యాంటిఆక్సిడెంట్స్, ముఖ్యంగా జింజెరాల్స్, మన శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. అల్లం అందించే 6 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి:నోటి ఆరోగ్యం, ఫ్రెష్ శ్వాస

అల్లంలో ఉండే జింజెరాల్స్ నోటిలోని హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుంటాయి. ఈ బ్యాక్టీరియాయే చిగుళ్ల ఇన్ఫెక్షన్లు, పీరియాంటల్ వ్యాధులకు కారణం. అల్లం తినడం వల్ల దుర్వాసన తొలగిపోయి, మీ శ్వాస తాజాగా మారుతుంది.

రోగనిరోధక శక్తికి బూస్ట్

అల్లంలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు, ప్రత్యేకించి జింజెరాల్స్, బ్యాక్టీరియా, ఫంగస్‌తో పోరాడే శక్తిని కలిగి ఉంటాయి. దీని యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అందుకే జలుబు, ఫ్లూ వంటి సమస్యలకు ఇది సమర్థవంతమైన నివారణగా పనిచేస్తుంది.కండరాల నొప్పికి ఉపశమనం వ్యాయామం చేసిన తర్వాత వచ్చే కండరాల నొప్పిని తగ్గించడంలో అల్లం చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. పచ్చి అల్లం తినడం వల్ల శరీరంలో మంట తగ్గుతుంది., దీని ఫలితంగా కండరాల నొప్పి మరియు అలసట నుండి త్వరగా ఉపశమనం లభిస్తుంది.

జీర్ణశక్తి మెరుగు


పచ్చి అల్లం తినడం జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరచి, అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుండి ఉపశమనం అందిస్తుంది.

గుండెకు రక్షణ

అధ్యయనాల ప్రకారం.. అల్లం రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీని ద్వారా అల్లం మన గుండె ఆరోగ్యం మెరుగవడానికి చాలా బాగా తోడ్పడుతుంది.

పీరియడ్స్ నొప్పి నివారణ

పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పి నుండి ఉపశమనం పొందడంలో అల్లం చాలా అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే జింజెరాల్ అనే సమ్మేళనం ఈ అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ఆ సమయంలో నొప్పి నివారణ మాత్రలు వేసుకునే బదులు.. పచ్చి అల్లం నమలడం లేదా అల్లం టీ తాగడం వల్ల నొప్పి నుండి సహజంగా ఉపశమనం లభిస్తుంది. అందుకే, రోజువారీ ఆహారంలో అల్లాన్ని చేర్చుకోవడం ద్వారా ఈ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



## కిడ్నీలు రాళ్లు మళ్లీ మళ్లీ వస్తున్నాయా..

మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం శరీరంలో ఆక్సలేట్స్ అధికం కావటం, అవి మూత్రంలోని కాల్షియంతో కలవడం వలన జరుగుతుంది. అందుకే, రాళ్ల సమస్య ఉన్నవారు ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.తప్పించాల్సిన ఐదు ఆహారాలు, పానీయాలు:

ఆక్సలేట్ అధికంగా ఉంటే: నేషనల్ కిడ్నీ ఫౌండేషన్ పరిశోధన ప్రకారం, పాలకూర, బీట్ రూట్, బాదం, స్విస్ చార్డ్ వంటి అధిక ఆక్సలేట్ ఉన్న పదార్థాల వాడకం పరిమితం చేయాలి. బదులుగా, తక్కువ ఆక్సలేట్ గల దోసకాయ, పుచ్చకాయ, అరటి పండ్లు, క్యాలీఫ్లవర్ వంటి పండ్లు, కూరగాయలు తినవచ్చు.

అధిక ఉప్పు: అధిక సోడియం తీసుకోవడం వలన మూత్రంలో కాల్షియం పెరుగుతుంది. అది రాళ్లు ఏర్పడటానికి దారితీస్తుంది. కాబట్టి ప్రాసెస్ చేసిన ఆహారాలు, ప్యాక్ చేసిన స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్ పూర్తిగా నివారించాలి. వంట చేసేటప్పుడు ఉప్పు బదులుగా నిమ్మరసం, మూలికలు, మసాలాలు వాడవచ్చుచక్కెర పానీయాలు: అధిక చక్కెర, ముఖ్యంగా ఫాస్పోరిక్ ఆమ్లం ఉన్న కూల్ డ్రింక్స్ మూత్రపిండాలకు హాని కలిగిస్తాయి. చక్కెర కాల్షియంను మూత్రంలోకి ఎక్కువగా పంపుతుంది. ఆర్టిఫిషియల్ స్వీట్నర్స్ ఉన్న పండ్ల రసాలు, ఎనర్జీ డ్రింక్స్, ముఖ్యంగా కోలా లాంటి పానీయాలు తాగకూడదు. ఇంట్లో తయారుచేసిన తాజా పండ్ల జ్యూస్ తాగడం, ఎక్కువ మంచినీరు తీసుకోవడం ఉత్తమం.

రెడ్ మీట్: మాంసంలో, ముఖ్యంగా రెడ్ మీట్, ఆర్గాన్ మీట్, షెల్ ఫిష్‌లలో ప్యూరిన్‌లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెంచి, రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతాయి. వీటికి బదులుగా కాయధాన్యాలు, బీన్స్, శనగలు వంటి లీన్ ప్రోటీన్లు, మితమైన చికెన్, చేపలు తీసుకోవడం మేలు.

విటమిన్ సి సప్లిమెంట్లు: మాయో క్లినిక్ అధ్యయనం ప్రకారం, అధిక మోతాదులో విటమిన్ సి సప్లిమెంట్లు వాడటం వలన కొంతమందిలో రాళ్లు ఏర్పడవచ్చు. అందుకే విటమిన్ సి సప్లిమెంట్లు అధికంగా తీసుకోకూడదు. నారింజ, స్ట్రాబెర్రీలు వంటి పండ్లు, కూరగాయల ద్వారా సహజంగా విటమిన్ సి పొందవచ్చు.

## 5 మ్యాచ్‌ల్లో 4 సెంచరీలు.. కట్‌చేస్తే.. జట్టులోకి డేంజరస్ ప్లేయర్..!

భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ అక్టోబర్ 19న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు సిద్ధం కావడానికి టీమిండియా మైదానంలో అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ఇంతలో ఆతిథ్య జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ ఆల్ రౌండర్ గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. ఐదు మ్యాచ్‌లలో నాలుగు సెంచరీలు చేసిన బ్యాట్స్‌మన్ అతని స్థానంలోకి వచ్చాడు. ఈ ఆటగాడు ప్రస్తుతం సగటున 100 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. దీంతో ఊహించని విధంగా లాభం పొందాడు.జట్టులో చోటు దక్కించుకున్న మార్నస్ లాబుస్చాగ్నే..

భారత్‌తో వన్డే సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా జట్టుకు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ జట్టు నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో వెటరన్ బ్యాట్స్ మన్ మార్నస్ లాబుస్చాగ్నే వచ్చాడు. గత వారం వెస్ట్రన్ ఆస్ట్రేలియా తొలి షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ సందర్భంగా గ్రీన్ స్వల్ప గాయానికి గురయ్యాడు. క్రికెట్ ఆస్ట్రేలియా గ్రీన్ గాయాన్ని ధృవీకరించింది. ముందు జాగ్రత్త చర్యగా ఆటగాడిని జట్టు నుంచి తొలగించామని, అక్టోబర్ 28న దక్షిణ ఆస్ట్రేలియాతో ప్రారంభమయ్యే తదుపరి షీల్డ్ మ్యాచ్‌కు సకాలంలో తిరిగి వస్తాడని భావిస్తున్నారు. లాబుస్చాగ్నే పునరాగమనం ఆస్ట్రేలియా బ్యాటింగ్‌ను మరింత బలోపేతం చేసింది. అతను ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. మార్నస్ లాబుషాగ్నే అద్భుతమైన ఫామ్‌లో..

కామెరాన్ గ్రీన్ తొలగింపు తర్వాత, మార్నస్ లాబుస్చాగ్నే వన్డే జట్టులోకి తిరిగి వచ్చాడు. షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ తర్వాత ఈ కుడిచేతి వాటం బౌలర్ అడిలైడ్ నుంచి విమానంలో వెళ్లి మొదటి వన్డేకు ముందు పెర్త్‌లో జట్టులో చేరతాడు. లాబుస్చాగ్నేకి ఈ పునరాగమనం సరైన సమయంలో వచ్చింది. 30 ఏళ్ల ఈ వ్యక్తి తన చివరి 12 ఇన్నింగ్స్‌లలో కేవలం 241 పరుగులు మాత్రమే చేసి పేలవమైన పరుగుల తర్వాత ఈ సంవత్సరం ప్రారంభంలో జట్టు నుంచి తొలగించబడ్డాడు. కానీ, అతని ఇటీవలి దేశీయ ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.

వన్డే కప్‌లో క్వీన్స్‌ల్యాండ్ తరపున ఆడుతున్న లాబుస్చాగ్నే మూడు ఇన్నింగ్స్‌లలో 79 సగటుతో 237 పరుగులు చేశాడు. వాటిలో రెండు సెంచరీలు ఉన్నాయి. ఆ తర్వాత




అతను షెఫీల్డ్ షీల్డ్‌లో రెండుసార్లు బ్యాటింగ్ చేసి 160, 159 పరుగులు చేశాడు. మాజీ ఆటగాడిని ప్రశంసించిన లాబుస్చాగ్నే..

మార్నస్ లాబుస్చాగ్నే దేశీయ క్రికెట్‌లోకి తిరిగి రావడం అతన్ని యాషెస్ పునరాగమనం అంచున ఉంచింది. అతని పునరాగమనం వెనుక ఉన్న శక్తి మరెవరో కాదు. మాజీ భారత ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్. ఆస్ట్రేలియన్ స్టార్ షెఫీల్డ్ షీల్డ్‌లో సౌత్ ఆస్ట్రేలియాపై 197 బంతుల్లో 159 పరుగులు చేశాడు. ఇది ఐదు మ్యాచ్‌లలో అతని నాల్గవ సెంచరీ. టెస్ట్ క్రికెట్‌లో రెండేళ్ల కష్టతరమైన అనుభవం తర్వాత, అతను నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బంది పడ్డాడు. 44.25 స్లో స్ట్రైక్ రేట్‌తో స్కోర్ చేశాడు. యాషెస్ ముందు లాబుస్చాగ్నే ఇప్పుడు ఉత్సాహంగా, నమ్మకంగా కనిపిస్తున్నాడు.

నివేదికల ప్రకారం, లాబుస్చాగ్ సెహ్వాగ్ బ్యాటింగ్ శైలిని అతను తిరిగి ఫామ్‌లోకి రావడానికి ప్రేరణగా పేర్కొన్నాడు. సెహ్వాగ్ విధానం బంతిని నిర్భయంగా ఆడటం అని అతను చెప్పాడు. ఇది నాకు ఒక ముఖ్యమైన అంశం. నా టెక్నిక్ గురించి నేను చాలా స్పష్టంగా, నమ్మకంగా ఉండాలని కోరుకుంటున్నాను. బంతిని చూడటం, దానిని కొట్టడం, నా ఆటను విశ్వసించడం గురించి మాత్రమే ఆలోచిస్తాను అని అతను తెలిపాడు. ఇంకా, లాబుస్చాగ్నే ఆఫ్-స్టంప్ వెలుపల తన బలహీనతను మెరుగుపరచుకోవడానికి కూడా పనిచేశాడు. ఇటీవలి సంవత్సరాలలో బౌలర్లు ఈ బలహీనతను ఉపయోగించుకున్నారని ఒప్పుకున్నాడు. కానీ, అతను ఇప్పుడు ఈ బలహీనతను అధిగమించాడు.




Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H.NO. 1-94, NEKUNAMPURAM, POKUR, PRAKASAM, ANDHRA PRADESH - 523113.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843.
Ph:9849707349 . email:kvp6858@gmail.com.